# ప్రతిశ్వాసం

-ఎ.ఎం.బాల

అనంతమైన కాలంతో ప్రయాణం కట్టినట్టుగా సెకనుకో అడుగేస్తున్న సెకన్ల ముల్లూ, కాళ్లకి గుదిబండలు కట్టినట్టు భారంగా నడుస్తున్న గంటల ముల్లూ... మెకానికల్‌గా పనిచేసుకు పోతున్న గడియారం... శీతాంశుని వెన్నెల వెలుగులూ, నిప్పులు కక్కే సూర్యతాపాలూ ఒక్కటే దానికి. వెలుగు నీడలతో సంబంధం లేని యాంత్రిక జీవితం.

తన జీవితమూ అంతేగా. పేలవంగా నవ్వుకుంది మైథిలి. అత్తగారూ, ఆడపడుచు మార్నింగ్‌షో సినిమాకి వెళ్లిపోయారు. భర్త ఆఫీసుకీ, పిల్లలు స్కూలుకీ వెళ్లిపోయాక నిశ్శబ్దం నిండిన ఇంట్లో ఒంటరిగా మిగిలిపోయింది మైథిలి.

తోడుగా చేయాల్సిన బండెడు పని. సూర్యుడు ఉదయించకముందే మొదలవుతుంది రొటీన్ వర్క్. రాత్రి పదకొండు గంటల దాకా అది కొనసాగుతూనే ఉంటుంది.

ఆ ఇంట్లో ఎవరికీ కాఫీగ్లాసు కడుక్కునే అలవాటు లేదు. టిఫిన్ ప్లేటు సింక్‌లో పడేసే అలవాటు లేదు. అన్నిటికీ మైథిలే.... ఉదయం కాఫీ కలిపి అందించటం నుండి రాత్రి అందరికీ వండి వడ్డించి వంటిల్లు కడుక్కునే దాకా మైథిలీదే బాధ్యత. అలుపెరుగని గడియారంలాటి జీవితం.

ఇంత చేసినా భర్త, అత్త నుండి రోజూ తిట్లూ, ఛీత్కారాలూ... పెళ్లి సమయంలో తన తండ్రి బాకీ పడ్డ పాతికవేలూ ఇంకా ఇవ్వనందుకు ఇది తనకి వీళ్లు విధించిన పనిష్మెంట్. ఒకటి రెండు రోజులు కాదు. పెళ్లయిన ఐదేళ్ల నుండీ భరిస్తోంది మైథిలి. పుట్టింటి వారు ఇవ్వాల్సిన పాతిక వేల కోసం తండ్రినడిగింది. తండ్రి ఇవ్వలేడని తెలిసినా తప్పలేదు తనకి. తండ్రి ఇచ్చే జవాబు తను ఊహించిందే. త్వరలో పంపిస్తానమ్మా అంటాడు. ఇవ్వలేడని తెలుసు తనకి. ఖాళీ చేతులతో తిరిగొస్తే ఫలితాలెలా ఉంటాయో కూడా అనుభవమే తనకి. ఆ రాత్రి భర్త పెట్టే చిత్రహింసలన్నీ మౌనంగా భరించడానికి మనసు కూడగట్టుకోవడం అలవాటైంది మైథిలికి. అంతకన్నా అలవాటు చేసుకుందంటే సబబుగా ఉంటుందేమో! ఈ ఐదేళ్లలో కడుపు నిండా తిన్నది లేదు. కంటి నిండా నిద్రపోయింది లేదు. ఎప్పుడూ సాధింపులూ, దెబ్బలూ... ఇరవై ఏళ్లకే ఇద్దరు పిల్లలు... ఇంటెడు చాకిరీ.

కట్టుకున్న వాడికి తను అక్కరలేదు. కన్నవాళ్లకి తన గోడు పట్టదు. ఎవరి స్వార్థం వారిది. మధ్యలో బలైంది మాత్రం తన జీవితం. తనదీ ఒక జీవితమేనా! ఈ శాపగ్రస్థ జీవితం నుండి విముక్తి కావాలి తనకి. శాశ్వత విముక్తి. కానీ తను మామూలుగా చావకూడదు. తన చావుకి ప్రయోజనం ఉండాలి. అందుకే తన చావుకి కారణాలు ఏమిటో, తనని వేధిస్తున్న వాళ్లెవరో పేరు, ఊరుతో సహా వివరాలన్నీ రాసి పోలీసు కమిషనర్‌కి క్రితం రోజే పోస్టు చేసిన ఉత్తరం ఈ పాటికి గమ్యం చేరుకునే ఉంటుంది. ఇక తన పథకంలో మిగిలి పోయిన ఘట్టం ఒకటే.

మైథిలి సీసాలో నిద్రమాత్రలు అరచేతిలో ఒంపుకుంది. ఈ రోజు కసి...తనని కన్నవారిమీదా... భర్త మీదా, అత్తా, ఆడబిడ్డల మీదా అంతులేని కసి, చావాలనే బలమైన కోరిక... చచ్చి సాధించాలనే పిచ్చి ఆవేశం... చెంబుడు నీళ్లతో ఆ మాత్రలన్నీ గరళాన్ని మింగినట్టు మింగేసింది మైథిలి. ఇప్పుడామె మనసు ప్రశాంతంగా ఉంది. ఏదో సాధించానన్న తృప్తిగా ఉంది. అన్నీ తను అనుకున్నట్టు జరిగితే రేపు ఈ పాటికి భర్త, అత్త, ఆడపడుచూ జైల్లో ఊచలు లెక్క పెడుతూ ఉంటారు. 'వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య' అని పేపర్లో న్యూస్ వేస్తారు.

ఇప్పుడే నాకు పెళ్లొద్దు అని ఏడ్చి మొత్తుకుంటున్నా వినకుండా తమ బాధ్యత వదిలించుకునే ప్రయత్నంగా తన పెళ్లి జరిపించిన తల్లిదండ్రులు పశ్చాత్తాపంతో గుండెలు బాదుకుంటారు.

పోలీస్ లాకప్‌లో ఇంటరాగేషన్ పేరుతో దెబ్బలు తినేటప్పుడు తెలుస్తుంది తన భర్తకి భార్యకి తను తినిపించిన దెబ్బల రుచి ఎలా ఉంటుందో!

లేడీ పోలీసుల లాఠీ దెబ్బలకి ఓర్చుకోలేక ఆడపడుచు ఏడుస్తూ అనుకుంటుంది అన్నతో కలిసి వదినని పెట్టిన ఆరళ్లకి తగిన ఫలితం అనుభవిస్తున్నానని... మైథిలికి వెర్రి ఆనందమొచ్చింది. ఎన్నో ఏళ్ల తర్వాత మనసారా పెద్దగా నవ్వుకొంది.

కొత్తకోడలి కంటి వెంట రక్తం కార్పించి డబ్బు గుంజి కులాసాగా బతికే అత్తలూ, భర్తలున్న ఈరోజుల్లో'కలకంఠి కంట కన్నీరొలికిన' అన్న పాతకాలం మాటలకి అర్థం లేదు. చచ్చి ఎవరూ ఏమీ సాధించలేరన్నది శుద్ధ అబద్ధం. తన చావు ద్వారానే తను అనుకున్నవన్నీ సాధిస్తోంది తనిప్పుడు.కానీ ఒక్కటే దిగులు. ఇన్నాళ్లూ తనని వేధించి, హింసించిన మృగాల్లాటి భర్త, అత్తలాటి వారు రేపు పోలీసు జీపెక్కి, ఇరుగుపొరుగు వారి ముఖాలు చూడలేక తలదించుకొని ఏడుస్తూ గగ్గోలు పెడుతుంటే కళ్లారా చూడడానికి తనుండదు. అదే ఆ ఒక్క బాధ తప్పితే ఇంకేం లేదు తనకి. బహుశ తను శవమై రేపు ఈ పాటికి పోస్టుమార్టం కోసం ఎదురు చూస్తూ ఉంటుంది.

మైథిలికి కడుపులో తిప్పుతున్నట్టుగా అనిపించింది. ఇంకొంచెం సేపు ఓర్చుకుంటే చాలు ఈ జీవితం ఆఖరైపోతుంది. జననంలోనూ వేదన ఉంటుంది కానీ అదెవరికీ తెలియదు. ఇంకొద్ది సేపట్లో మరణవేదన అనుభవించబోతోంది తను. అదెలా ఉంటుందో! అనుకుంటూ అప్రయత్నంగా పైకి చూసిన మైథిలి కళ్లు గోడకు వేళ్లాడదీసిన ఓ ఫోటో వంక చూస్తుండిపోయాయి. అక్కడ... ఆ ఫోటోలో తన పిల్లలు దీప్తి, రమ్య... కిలకిలా నవ్వుతూ విరిసిన పువ్వుల్లా...అమాయకంగా...

మైథిలి గుండె ఝల్లు మంది. అవును వీళ్ల గురించి తను ఆలోచించలేదసలు. అటే చూస్తున్న మైథిలి కంటి వెంట నీరు ఉబికి వచ్చింది. ఎవరిమీదనో కక్ష తీర్చుకోవాలన్న ఆ కోపం ఆవిరైపోయింది. తను చేసిన పని క్షమించరాని తప్పు. తప్పని అంతరాత్మ హెచ్చరిస్తోంది. తన తోటిదే లోకం అనుకునే పసివాళ్లని విడిచిపోవడం న్యాయం కాదనిపిస్తోంది. తన బాధల నుండి విముక్తి పొందే ప్రయత్నంలో వాళ్ల బాల్యాన్ని అంధకారం చేసే హక్కు తనకెక్కడిది?

తన జీవితం తనకొక్కతికే స్వంతంకాదు. తన మీద ఆధారపడ్డ తన పిల్లలదీను! కొట్టినా, సాధించినా బైట ప్రపంచం నుండి కుటుంబమనే రక్షణ ఉన్నది తనకి. కానీ ఇపుడు తను లేకపోతే విచ్చిన్నమైన ఈ కుటుంబంలో తన పిల్లల బాధ్యత ఎవరు తీసుకుంటారు? జైలుపాలైన భర్తా? అత్తా? లేకపోతే

రాలిపోడానికి సిద్ధంగా ఉన్న వడలిన పువ్వుల్లాటి తల్లితండ్రులా? ఎవరెన్ని చేసినా కన్న తల్లి ప్రేమకి సాటి వస్తుందా? తను లేకపోతే ఏ తల్లి వారికి గోరు ముద్దలు తినిపిస్తుంది? ఏ తల్లి లాలిపాడుతుంది? ఏ తల్లి మంచి చెడుల విచక్షణ నేర్పిస్తుంది? మైథిలిలో సంఘర్షణ మొదలైంది.

"భగవంతుడా నన్ను బతికించు. నేను చేసిన ఈ పనికి ప్రాయశ్చిత్తంగా ఇంతకు వెయ్యి రెట్లు సమస్యలిచ్చినా ఫరవా లేదు. నా బిడ్డల జీవితం కన్నా నాకే సమస్యా ఎక్కువ కాదు. నా బిడ్డల కోసం నన్ను రక్షించు తండ్రీ" దేవుడి ఫోటో ముందు మోకరిల్లింది మైథిలి.

అప్పటికే కడుపులో నిద్రమాత్రలు తమ ప్రభావం చూపించడం మొదలైంది. తను చావకూడదు...పిరికివాళ్లూ... ఆలోచన వచ్చిన వాళ్లూ చావలనుకుంటారు... తనిప్పుడు పిరికిది కాదు... బతకడానికి సర్వశక్తులూ ఒడ్డి అయినా సరే తన ప్రాణాలు కాపాడుకోవాలి.ఇంక ఆలస్యం చేయలేదు మైథిలి.

తలుపు తీసుకొని బైటకొచ్చింది. ఓపికనంతా కూడదీసుకుని పక్క పోర్షన్‌లో ఉన్న వసుధ కోసం రెండడుగులు వేసింది. కనులు మూత పడుతుండగా, ఏదో మైకం కమ్మేస్తూండగా ఒంట్లో శక్తినంతా గొంతులోకి తెచ్చుకొని పిలిచింది "వ...సు...ధా..."

★★★

హాస్పిటల్‌లో నీరసంగా కళ్లు తెరిచింది మైథిలి.

"ఫరవాలేదన్నారు డాక్టరు గారు. ఇంకొంచెం ఆలస్యమైతే నువ్వు మాకు దక్కేదానివి కాదు"

పళ్లరసం అందిస్తూ అన్నది వసుధ. అంత నీరసంలోనూ మైథిలి కళ్లు ఎవరి కోసమో వెతుకుతుండడం గమనించింది వసుధ.

"నీ పిల్లలు ఇప్పటివరకూ ఇక్కడే ఉన్నారు. నువ్వింకా కళ్లు తెరచి మాట్లాడట్లేదేమిటని ఒకటే గొడవ అనుకో వాళ్లని సముదాయించి మా ఇంట్లో ఉంచి వచ్చాను" అన్నది వసుధ.

మైథిలి కళ్లు చెమర్చాయి.

"ఆవేశం అనర్థాలకు మూలం మైథిలి... ఆ క్షణంలో నీకు పిల్లలు గుర్తు రాకపోతే ఏమైపోయేదానివి?





## అందరికీ ఆసక్తే

సెక్సీతారగా పేరుతెచ్చుకున్న బిపాసా కొత్త చిత్రం అంటే అందరికీ ఆసక్తే. భారీతారాగ ణంతో బిపాసాబసు నటిస్తున్న జమీన్ చిత్రం అన్నీ హంగులు పూర్తిచేసుకుని సెప్టెంబర్‌లో విడుదలకి సిద్ధం కాబోతోంది. అజయ్ దేవ్ గన్, అభిషేక్‌బచ్చన్ తదితరులు నటించిన ఈ చిత్రంలో బిపాసా నటన చాలా డిఫరెంట్‌గా ఉంటుందంటున్నారు. రోహిత్‌శెట్టి దర్శక త్వంలో రూపొందిన ఈ చిత్రం బిపాసా అభి మానుల్ని అలరిస్తుందంటున్నారు. ఈ చిత్రం రిలీజ్ అయ్యే సమయంలో ఇంకా రిలీజయ్యే పెద్ద సినిమాలు ఎక్కువగా లేకపోవచ్చని ఇండస్ట్రీ జనాలంటున్నారు. అదే జరిగితే బాలీ వుడ్ హీరోయిన్స్ బిపాసాని చూసి ఈర్ష్య పడే అవకాశాలుంటాయేమో! అదే నాకు కావాల్సింది అంటోంది బిపాసా. ఆమె ఆకాంక్ష నెరవే రాలని మనమూ కోరుకుందాం.

నీకు నీ భర్తతో బతకడం దుర్భరంగా ఉంటే విడిగా బతకడానికి ప్రయత్నించు''

"ఎలా బతకమంటావు వసుధా ఇంటర్ వరకూ మాత్రమే చదివిన నాకు ఎవరు ఉద్యోగమిస్తారు?'' నిరాశగా అన్నది మైథిలి.

"అంటే...ఎక్కువగా చదువుకోని వాళ్లంతా చచ్చి పోతున్నారా? బతకడానికి చదువుకోపోయినా ఫరవా లేదు మైథిలి. నారు పోసిన వాడు నీరిస్తాడు. ప్రాణాన్నిచ్చిన వాడు ప్రాణవాయువునీ ఇచ్చాడు కదా! అవకాశం లేదని బాధపడకూడదు. మనమే అవకాశాలని కల్పించుకోవాలి'' "నువ్వు చెప్పింది నిజమే. ఎందుకో నాకా క్షణంలో పిచ్చి ఆవేశమొ చ్చింది. నా పాలిట విలన్లుగా మారిన అత్తింటి వాళ్ల మీద దెబ్బతీయాలని...''

"నీవే నష్టపోబోయావు...అవునా'' నవ్వింది వసుధ. "పిచ్చి మైథిలి నీలాగే ఆలోచిస్తే ఈ పాటికి నిన్ను కాపాడేందుకు నేనుండే దాన్ని కాదు. నా పిల్లలు ఏ బస్టాండ్‌లోనో, ఫుట్‌పాత్ మీదో అడు క్కుంటుండేవాళ్లు''.

ఆశ్చర్యపోయింది మైథిలి. "నువ్వా'' నీకే లోటు. బాగా చూసుకునే భర్త, మంచి అత్తగారూ...'' ఏదో చెప్పబోయింది మైథిలి.

పకపకా నవ్వింది వసుధ. "అదంతా ఇప్పుడు నువ్వు చూస్తున్న పరిస్థితి. ఈ స్థితికి రాకముందు నా జీవితం కూడా నీ జీవితంలాటిదే''. కొంచెం సేపు మౌనం తర్వాత తిరిగి చెప్పడం ప్రారంభిం చింది వసుధ. "గతం తవ్వుకోవడం నాకిష్టం ఉండదు మైథిలి. కానీ ఆ గత జీవితం నీకొక ఇన్‌స్పి రేషన్ కావాలంటే చెప్పక తప్పదు. మాది మధ్యతర గతి కుటుంబం. నాకు చిన్నప్పట్నుంచి బాగా చదు వుకోవాలనే కోరిక. కానీ ఎక్కువ చదువు చదివిన వాడిని తీసుకురావాల్సి వస్తుందన్న భయంతో పదో తరగతికి మించి చదివించలేదు మావాళ్లు. తలకి మించిన భారమైనా లక్ష రూపాయలు కట్నమిచ్చి పెళ్లి చేశారు నా తల్లిదండ్రులు. పెళ్లయిన ఏడాది వరకు బాగానే చూసుకున్నాడు నన్ను నా భర్త. ఆ తరువాతే అసలు కథ మొదలైంది. అతడిది సాధా రణ గవర్నమెంటు గుమాస్తా ఉద్యోగం. పరిమిత జీతం. కానీ కోరిక లకి పరిమితి ఉండ దుగా. తన కోరికలు తీర్చుకోడానికి మా పుట్టింటి నుంచి డబ్బు తెమ్మనే వాడు. లేకపోతే మానసికంగా, శారీ రకంగా హింసించే వాడు. అన్ని బాధలు పడుతూనే ఇద్దరు పిల్లలనీ కన్నాను. ఈ మగవాళ్లు భార్యలమీద ఎందుకల అధికారం చెలాయించాలని చూస్తారు? బహుశ వాళ్లమీద ఆధారపడ్డామన్న కారణం కావచ్చు. వాళ్లు తప్ప మనకి మనంగా బతకలేమనే తేలిక భావం కావచ్చు. సరిగ్గా ఆ పాయింట్ దగ్గరే నా జీవితం మలుపు తిరిగింది. నేను నేనుగా నిలబడే ప్రయత్నంలో ఓ చైల్డ్ కేర్ సెంటర్‌ని ప్రారంభిం చాను. మన కాలనీలో ఉద్యోగస్థులైన భార్యాభర్తలు చాలా మందే ఉన్నారు. వారి పిల్లల్ని పొద్దున్న మా యింట్లో వదిలేసి వెళ్లేవారు. మా ఇంట్లోనే ఓ గదిని పిల్లల కోసం కేటాయించాను. నా భర్త మొదట్లో అడ్డు చెప్పినా డబ్బు వస్తుండడంతో మళ్లీ ఏమీ అన లేదు. అలా పిల్లల ఆలనా పాలనా చూస్తూనే కొంద రికి నాకు తెలిసిన ఎంబ్రాయిడరీ, అల్లికలూ నేర్పుతూ అలా నేర్పినందుకు కొంత ఫీజు వసూలు చేసే దాన్ని. పనిలో శ్రద్ధ, వాళ్ల పిల్లలకి నా దగ్గిర మంచి ఆధరణ దొరుకుతుండడంతో పిల్లలని చేర్చే తల్లిదండ్రులు కూడా ఎక్కువయ్యారు. అలాగే నా దగ్గిర కుట్టు, అల్లికలు నేర్చుకున్న పిల్లల చేత ప్లెయిన్ శారీస్ మీద పువ్వుల డిజైన్లు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్స్ వేయించి బయట అమ్ముతుండడం ద్వారా ఆదాయం కూడా పెంచుకున్నాను. ఇప్పుడు నా భర్త సంపాదన కన్నా నే సంపాదించేదే ఎక్కువ. ఇప్పుడు నేనంటే ఇంట్లో ఓ దేవతే. ఇప్పుడు చెప్పు మైథిలీ చావు అన్నిటికీ పరిష్కా రమా?''

"లేదు వసుధా నీ కథ నాకు మనో ధైర్యాన్ని చ్చింది. ఆకలి బాధ తట్టుకోలేని వాళ్లూ, అప్పుల్లో మునిగిపోయిన వాళ్లూ, వరకట్న వేధింపులు ఓర్చు కోలేక ఆత్మహత్య చేసుకోవాలనుకునే వీళ్లందరూ తమమీద ఆధారపడిన వాళ్ల గురించి ఓ క్షణం ఆలో చిస్తే ఇక ఆ పని ఎప్పటికీ చేయలేరు. నేను కూడా ఇక నుంచి నీతో కలిసి పనిచేస్తా. నాకు అవకాశమి స్తావు కదూ!''

"తప్పకుండా! నీ జీవితం బాగుపడడానికి స్నేహి తురాలిగా నీకు అండగా నిలుస్తా'' ఇక నుండి నా చైల్డ్ కేర్ సెంటర్‌లో నీవూ ఓ ఉద్యోగినివి సరేనా''.

మైథిలి హాయిగా నవ్వింది. ఆమె కళ్లల్లో దైన్యం లేదు. భవిష్యత్తు తాలూకు భరోసా ఉంది. కిటికీ లోంచి చూసిన మైథిలికి భూమి మీద పెరిగే ఓ తీగ మొక్క సందేశమిస్తున్నట్టుగా కనిపించింది. ఎవరో వచ్చి పందిరి వేసేదాకా ఆ తీగ మొక్క ఎదగడం ఆపుకుంటుందా? ఏ చిన్న ఆధారం దొరికినా అందుకొని అల్లుకుపోతుంది గానీ, ఈ జీవితమూ అంతే. అవకాశం రాలేదని ప్రయత్నాలు మానకూ డదు. ఆమె జీవితంలో వెలుగురేఖలు నింపుతున్న ట్టుగా తూర్పున ఉషోదయమైంది.

★

